పురస్కార గ్రహీతలతో శాసన మండలి బీఆర్ఎస్ పక్షనేత ఎస్.మధుసూదనాచారి

అబ్దుల్ కలాం స్ఫూర్తి వార్డులు ప్రదానోత్సవం

ముషీరాబాద్, అక్టోబర్ 15: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరిగింది. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన మండలి బీఆర్ఎస్‌పక్షనేత ఎస్ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లతీగ శ్రీనివాసచార్యులు, నాయకంటి నరసింహ శర్మ, గజవెల్లి సత్యనారాయణ, ఎన్.విజయలక్ష్మి, నర్సింహులు గౌడ్, అనంత రామకృష్ణ శర్మ, మంజుల, కుమారస్వామి, మాధురిలకు కలాం స్ఫూర్తి అవార్డులు ప్రదానంచేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీ మహేశ్వరరావు, ఎస్.రామచంద్రారావు, అరుణ జ్యోతి, సంస్థనిర్వాహకుడు మురళీ మోహన్‌రాజు, డాక్టర్ రాధా కుసుమ, వై చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు:ఎమ్మెల్యే

చిక్కడపల్లి,అక్టోబర్15: ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, ఇతర సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.కవాడిగూడ డివిజన్ అరవింద్‌నగర్‌లో మంగళవారం రూ.20 లక్షలఓ సీవరేజీ నూతన పైప్‌లైన్ పనులు ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ, బీఆర్ఎస్ యువజన విభాగంనాయకుడు ముఠా జయసింహతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరవింద్ నగర్ కాలనీ ప్రజలు డ్రైనేజీ, వర్షం నీరు నిలువడంతో బురద, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూతన పైప్‌లైన్‌తో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. డివిజన్‌లో మిగితా కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ సమ్యపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ శ్రీదర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రాంచదర్, రాజేశ్, సత్యనారాయణ, శేకర్, లడ్డూ, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సీవరేజీ నూతన పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఎమ్మెల్యే తలసానితో జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఎమ్మెల్యే సహకారం మరువలేనిది

అమీర్‌పేట్, అక్టోబర్ 15 : సనత్‌నగర్ జెక్‌కాలనీలో బతుకమ్మ వేడుకల విజయవంతంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సహాయ సహకారాలు మరువలేనివని వేడుకల ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి, దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ ఎస్.అన్నపూర్ణ అన్నారు.
జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ మహిళలు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే తలసానిని ఆయన నివాసంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ..బతుకమ్మ సద్దులను విజయవంతంగా నిర్వహించడంలో అన్ని విధాలా తోడ్పాటు అందించిన ఎమ్మెల్యే తలసానికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నగరాన్ని పరిశుభ్రంగా మార్చాలి

పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ రిక్షాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 15 : హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా మార్చాలని, ప్రతీ ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరణ చేయాలని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి సూచించారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ రిక్షాలను పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ రిక్షాలు ప్రతీరోజూ ఉదయం ఐదుగంటలకు తమకు కేటాయించిన ఏరియాలో విధిగా చెత్త సేకరణను చేపట్టాలని ఆదేశించారు. చెత్తను బయట పారవేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెస్ కోడ్‌తో కూడిన టీ షర్ట్‌లు, హెల్త్ కార్డులు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు.. అబ్దుల్ కలాం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 15 : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని, శాస్త్రవేత్త, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ.. కలాం దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

మోదీ ఒత్తిడితోనే సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ రాజువస్తాద్

చిక్కడపల్లి, అక్టోబర్ 15: ఎస్సీ వర్గీకరణ రాజ్యంగ విరుద్ధమని వెంటనే నిలిపి వేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హైదారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల చైర్మన్ రాజు వస్తాద్ డిమాండ్ చేశారు. పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు వస్తాద్ మాట్లాడుతూ సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పు ప్రధాని నరేంద్రమోదీ వత్తిడి మేరకే వచ్చిందన్నారు. దళితుల ఓటు బ్యాంకును చీల్చి లబ్ధిపొందిన బీజేపీ పార్టీ రిజర్వేష్ల వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాటు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అన్నదమ్ముల వలే ఐక్యంగా ఉన్న మాల,మాదిగ సామాజిక వర్గాలను రెండుగా విభజించారని ఆరోపించారు. మంద కృష్ణలాంటి స్వార్థ నాయకుడు బీజేపీకి అనుకూలంగా ఎత్తుకున్న నినాదమే ఎస్సీ వకర్గీకరణ అని విమర్శించారు. తర్వాలోనే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ లాక్షలాది మందితో నగరంలో బహిరంగ సభను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. జంగా శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పోరాట సమితి నాయకులు రంగన్న, సోత్యనారాయణ,శంకర్, ఎస్.నాను, మాల రవీందర్, వినోద్, రచ్చా నవీన్‌కుమార్, బల్వంత్ రావు , నవీన్, చేతన్ కుమార్, తదితరలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను కలిసి డీఎంసీ డీఎంసీ ఖాదర్ మొహియుద్దీన్

చిక్కడపల్లి,అక్టోబర్15: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులకు సూచించారు. మంగళవారం సర్కిల్-15 డీఎంసీ ఖాదర్ మొహియుద్దీన్, ఎంఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణలు మంగళవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు చాణిక్య,రాజేశ్, అనంద్ తదితరలు పాల్గొన్నారు.

నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సనాతన ట్రస్ట్ సభ్యులు...హెచ్ఎం శౌరి తదితరులు

బేగంపేట్ అక్టోబర్ 15: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని జీజీపీఎస్ ఓల్డ్ నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం కంప్యూటర్ ల్యాబ్‌ను సనాతన ట్రస్ట్ సుబ్రమణ్యం, పాఠశాల హెచ్ ఎంస సీహెచ్‌శౌరి ప్రారంభించారు. పాఠశాలలో 7 సీసీ కెమరాలు, డిజిటల్ క్లాస్ రూంలకు ఆధునీకరణ సామాగ్రితో పాటు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెన్నెముక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

బేగంపేట్ సన్‌షైన్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న డాక్టర్ గురువారెడ్డి తదితరులు

బేగంపేట్ అక్టోబర్ 15 : వరల్డ్ స్పైన్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట్ లోని సన్‌షైన్ ఆసుపత్రిలో మంగళవారం వెన్నెముక ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ గురువారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ జనాభాలో 60 శాతం మంది ఏదో ఒక సమయంలో వెన్నెముక సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. యువత ఎక్కువగా డెస్క్ ఉద్యోగాలకు పరిమితం అవడంతో వృద్ధాప్యంలో వెన్నెముక సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నదని తెలిపారు. స్పైన్ స్క్రీనింగ్ హెల్త్ ప్యాకేజీని మంగళవారం ప్రారంభించారు. వెన్నెముక సంబంధిత సమస్యలకు ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ సంధర్భంగా సన్‌షైన్ ఆసుపత్రిలో స్పైన్ స్క్రీనింగ్ హెల్త్ ప్యాకేజీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్పైన్ సర్జన్స్ డాక్టర్ దినకర్, సత్యనారాయణ మూర్తి, డాక్టర్ హిమాన్షు ప్రసాద్,ఆంజనేయులు, జయప్రకాశ్‌రెడ్డి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంగళవారం మెట్టుగూడ కార్పొరేటర్ సునీత, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.
– అడ్డగుట్ట/కంటోన్మెంట్

బీఆర్ఎస్ రాంనగర్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్

ముషీరాబాద్, అక్టోబర్ 15: రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం ఆయన నియామక ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగనున్నట్లు తెలిపారు. పార్టీ పటిష్టతకు శక్తి వంచలేకుండా కృషి చేస్తానని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ రాంనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షుడిగా నియమించినందుకుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకట్టుకున్న పద్మ నాటకోత్సవాలు

పురస్కారగ్రహీతలతో దైవజ్ఞశర్మ

ముషీరాబాద్, అక్టోబర్ 15: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన పద్మ నాటకోత్సవాలు ప్రోతలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాహితీవేత్త వోలేటి పార్వతీశం పాల్గొని కళాకారులను సత్కరించారు. దైవజ్ఞశర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లంక లక్ష్మీనారాయణ, ఉమర్ ఖాన్, వి.ప్రతాప్ కుమార్, చంద్రబాబు నాయుడు, చాగంటి సాయిలక్ష్మీ, సాయివెంకట్, వీరబ్రహ్మం, సత్యనారాయణ, ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వ్యవస్తాపకులు లోకం కృష్ణయ్య, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలి

జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జి.రాంబాబు యాదవ్

చిక్కడపల్లి,అక్టోబర్15:హైదరాబాద్ నగర అభివృద్ధి చెందుతూ విస్తరణ పెరిగిందని, దీంతో నల్లా కనెక్షన్లు సంఖ్య చాలా పెరిగిందని దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ వాటర్‌వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కోరారు. యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ నేతృత్వంలో నాయకులు, కార్మికులు మంగళవారం వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగుల అనేక అంశాల పై చర్చించారు. కార్యక్రమంలో యూనియన్ అడ్వైజరీ మహ్మద్ షఖీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమరయ్య, నాయకులు అంజయ్య, సత్యనారాయణ,శంకర్, వినయ్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరుల పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి ఘన సన్మానం

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపడుతున్నందుకు హర్షిస్తూ తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్ గౌడ్ తదితరలు ఉన్నారు. – చిక్కడపల్లి, అక్టోబర్ 15

అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 15: అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, సీనియర్ నాయకుడు తెలుకుంట సతీశ్ గుప్త అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత విద్యుత్ పథకం కంటోన్మెంట్ పేద ప్రజలకు అందకపోవడంతో స్థానిక బస్తీవాసులు సమస్యను సతీశ్‌గుప్తా దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించిన ఆయన మంగళవారం మారేడ్‌పల్లి ఏడి విజయ్‌కుమార్, ఏఈ శ్రీధర్‌లను కలిసి సమస్యను వివరించారు. ఉచిత విద్యుత్ పథకం అందని లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లుల కాపీలను జత చేసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేస్తే.. అనంతరం ఉచిత విద్యుత్ సరఫరా అమలవుతుందని ఏడీ విజయ్‌కుమార్ ఆయనకు వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరూ వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సతీశ్ గుప్త ప్రజలకు సూచించారు.

20న టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ విలీన సభ

ముషీరాబాద్, అక్టోబర్ 15: భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ విలీన సభను ఈనెల 20న నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఎల్ పద్మ, వి.ప్రవీణ్‌లు తెలిపారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో 20న నిర్వహించనున్న సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కె సూర్యం, ఎం హన్మేష్, లింగం గౌడ్, ఎన్ నల్లన్న, బి.ప్రభాకర్, మొహమ్మద్, అజ్జల్, వెంకటేశ్, నిస్పార్, టి నారాయణ, శంకర్, విజయ పాల్గొన్నారు.

ఇంటలిజెన్స్ వైఫల్యంతోనే ఆలయం ధ్వంసం

మారేడ్‌పల్లి, అక్టోబర్ 15: ఇంటలిజెన్స్ వైఫల్యం వల్లే సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయం ధ్వంసమైందని మాజీ మంత్రి, ఎన్‌డీఎంఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం బీజేపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఆయన ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఘటన గల కారణాలను, జరిగిన తీరును ఆలయ నిర్వాహకులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో కలశ స్థాపన

కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక, ఆలయ నిర్వాహకులు, భక్తులు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 15: మోండా డివిజన్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14వ తేదీన దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. బస్తీ ప్రజలు, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు ఆలయ ఆవరణలో ఉదయం సంప్రోక్షణ చేయించారు. అలాగే అమ్మవారిని ఆవాహనం చేసి కలశ స్థాపన చేశారు.

వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలి

చిక్కడపల్లి,అక్టోబర్15: గాంధీనగర్ డివిజన్‌లో నెలకొన్న కలుషిత నీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ మంగళవారం వాటర్ వర్క్స్ ఎం.డి.అశోక్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

యువత వజ్రం లాంటి వారు

మాట్లాడుతున్న డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్

చిక్కడపల్లి,అక్టోబర్15: యువత వజ్రం లాంటి వారని నవ భారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కాలం జయంతి సందర్భంగా మంగళవారం అశోక్‌నగర్‌లోని డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్లో 'యువత- సవాళ్లు' అనే అంశంపై ఉచిత సదస్సును నిర్వహించారు.

భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని మంగళవారం కంటోన్మెంట్ రెండో వార్డు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసిన్, మహ్మద్ అబ్బాస్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. – బొల్లారం